


జూలై నెలలోని 'మాతృదేవోభవ' ఫీచర్లో వచ్చిన వ్యాసం చదివాక పది నిమిషాలు నేను మామూలు మనిషిని కాలేకపోయాను. నిజంగా ఇలాంటి మహిళలు మనమధ్య ఉన్నారని తెలుసుకోవడం ఇదే పెద్ద అనుభవం. అడ్డుగోడల గురించి ఆరోపణలు లేవు, అవరోధాల గురించి ఆలోచనలేదు, ఎదురు తిరిగిన పరిస్థితుల గురించిన నిందలేదు..జస్ట్ డు ఇట్..మనస్తత్వం! ఇది జీవితం మీద నిజమైన గెలుపు! ఆ నాడే ఒక మహిళ ఎంతో దూరదృష్టితో (తనకది చాలా గొప్ప విషయం అని తెలిసి ఉండదు కూడానేమో) తన జీవితాన్నీ, తన చుట్టూ ఉన్న వారి జీవితాలనీ వెలిగించిన తీరు అమోఘం..అనితర సాధ్యం. అమ్మా...నువ్వెవరో తెలీదు, నిన్ను నేను చూడలేదు, ఈ వ్యాసం చదివాక మాత్రం.. .. శిరసొంచి నమస్కరిస్తున్నాను. నీ కృషి , పట్టుదలల పాతాలనుంచీ, ఏదేదో సాధించామనుకుంటున్న వారంతా నేర్చుకోవాల్సిందెంతో ఉంది.

*వి.సాత్యకి*
*న్యూజిలాండ్*

విప్లవాల గురించి చదివాము, రక్తపాతాల గురించి విన్నాము, కుటుంబ సంఘర్షణల గురించి కథలు వచ్చాయి..కానీ జూలై నెలలోని 'మాతృదేవోభవ' లో వచ్చిన వాస్తవ కథనం ఇలాంటి వాటి వేటికీ అందదు. మాతృమూర్తి శ్రీదేవి గారు తన బతుకుని సరిదిద్దుకోడానికి ఎన్నుకున్న మార్గం, ఇన్ని దశాబ్దాల్లో ఎంతమంది పాటించి ఉంటారు? అయితే జీవితంలోని బాధలకి లొంగిపోయి మూగగా రోదించడం. లేదంటే పారిపోయి కథ ముగించడం, ఇంకాస్త ఇండివిడ్యుయాలిటీ అనుకుంటే విడాకుల బాట పట్టటం - ఇవి మాత్రమే పరిష్కారాలుగా చూపించబడుతున్నాయి, కనబడుతున్నాయి. కానీ ఈ వ్యాసంలో చెప్పిన ఆ మహాతల్లి ఎన్నుకున్న మార్గం ఎవరూ ఊహించనిదీ, సాహసించనిదీ. నిజంగాసమస్యల్లో ఉన్నవాళ్ళంతా ఇంత పట్టుదలతో వ్యవహరిస్తే కుటుంబవ్యవస్థ ఎంతగా పటిష్టంగా వుంటుందో కదా! ఆ మాతృమూర్తి గారికి 'కౌముది' ద్వారా మా నమస్కారాలు తెలియచేస్తున్నాం.

*గౌరి, కుముదిని, అరుణ*
*శాండియాగో, కేలిఫోర్నియా*

ఈ నెల 'మాతృదేవోభవ' శీర్షికలోని కథనం మమ్మల్ని ఎంతగానో కదిలించింది. మళ్ళీ చదివాను.. మళ్ళీ మళ్ళీ చదివాను. ఒక్కో సంఘటననీ మనసులోకి ఎక్కించుకుంటూ మరోసారి చదివాను. ఇది నిజంగా ఒక మహిళ అర్థ శతాబ్దం వెనుక సాధించిన విజయం అని రూఢి పరుచుకున్నాక , ఈ విజయగాధని ఈ కాలపు పిల్లల నిర్ణయాలతో పోల్చి చూశాను. వ్యకిత్వ వికాసంలో ముందుకి వెళుతున్నామా, వెనక్కి వెళుతున్నామా? అన్న అనుమానం వచ్చింది. ఈ నిజజీవిత కథనం హైస్కూలు పాఠ్యపుస్తకాల్లో పెట్టాల్సినంత విలువైనది. ఈ 'అమ్మ'ని మా ముందుకి తెచ్చిన 'కౌముది'కి అభినందనలు.

*కె.రాఘవరావు , విజయనగరం*

'యాత్రా స్పెషల్' ఫోటోలు బావుంటున్నాయి. ప్రతి నెలా ఒక కొత్త ప్రదేశాన్ని చూసిన అనుభూతిని కలిగిస్తున్నాయి. క్రమం తప్పకుండా మీరు ఫోటోలు సేకరించడానికి మీరు ఎంత శ్రమ పడుతున్నారో కానీ మా మానసిక వికాసానికి మాత్రం ఎంతో దోహదం చేస్తున్నారు.

*మాచెర్ల మాధవీలత*
*గుడివాడ*

ఈ నెల 'మామంచి టీచర్లు' ఇంట్రెస్టుగా సాగింది. ఇంకాస్త ఎక్కువ ఉంటే బావుండుననిపించింది.

*కొత్తపల్లి శ్రీరంగారావు*
*గ్రీన్ విల్లె, సౌత్ కరోలైనా*

ఈ నెల 'మామంచి టీచర్లు' లో ఫణిబాబు గారు రాసిన 'మా' మాస్టారి ఊతపదం బావుంది. 'టేక్ మా ఫర్ మా ఎక్జాంపుల్ మా..' తెగ నవ్వుకున్నాం. చదువుకునే రోజుల్లో టీచర్ల ఊతపదాలని పట్టుకుని వాళ్ళకి నిక్ నేమ్స్ పెట్టడం ఒక పెద్ద హాబీ. ఫణిబాబు గారు మళ్ళీ మాకు ఆ రోజుల్ని గుర్తుకి తెచ్చారు.

*వల్లూరి మల్లిఖార్జున్*
*చెన్నై*

'కౌముది' మెయిల్ రాగానే ముందుగా నేను చదివేది 'హాస్య వల్లరి' యర్రంశెట్టి శాయిగారి జోక్స్ కడుపుబ్బా నవ్విస్తాయి. చిన్నప్పుడెప్పుడో ఆయన సీరియల్స్ చదివాను, కానీ ఇలా జోక్స్ అన్నీ ఒకే చోట చదవడం మొదటిసారి. మా పిల్లలకి వాటిని ఇంగ్లీషులోకి తర్జుమా చేసి వినిపించడం ప్రతి నెలా ఫన్ టైమ్!

*ఎస్.కె.ఇంద్రాణి*
*అలాస్కా*

టాప్ రేటెడ్ కర్టూనిస్టులు జయదేవ్,బాలి గార్ల నవ్వులే నవ్వులు నిజంగానే నువ్వుల జల్లుల్ని కురిపిస్తున్నాయి. కేవలం జోక్ చదివి వదిలెయ్యకుండా ఆర్టిస్టులు చిత్రించిన కారికేచర్స్, వాటి హావభావాల్ని పరిశీలించడం ఎంతో తమాషాగా ఉంటోంది. ఇవి కౌముది కి ప్రత్యేక గుర్తింపునిస్తున్నాయి.

*డా.కోడూరి ఫణీంద్రబాబు*
*సౌదీ అరేబియా*

శ్రీనివాస ఫణికుమార్ గారు ప్రతినెలా మమ్మల్ని నవ్వుల నదిలో ముంచి తేలుస్తున్నారు. వారి ఫీచర్ చదువుతుంటే ఆ సీన్లన్నీ కళ్ళ ముందు చూసినట్లే అనిపిస్తోంది. ఈ నెల ఆయన వ్రాసిన ఇంగ్లీషు పాట్లు బావున్నాయి. పల్లెటూరి ఇంగ్లీషు పిల్లలు మాట్లాడుకునే తమషా ఉచ్చారణ గురించి మరింత తమాషాగా వ్రాసారీనెల 'నోయే..అది మా ఫాదర్ కాదు. ఎవరో అంకుల్సే..సరే ఇప్పుడు నీ చేతిలో బాల్ త్రో.." కడుపుబ్బా నవ్వుకున్నాం. వచ్చే నెల టేకిట్ ఈజీ ఎలాంటి లాఫింగ్ బాంబుల్ని తెస్తుందో నని ఎదురు చూస్తున్నాం.

బి.ప్రభాకర రావు
ఆమ్‌హెర్స్ట్, న్యూహేమ్‌షైర్

చిట్టెన్ రాజు గారు చెప్పినట్లు జట్కా సంఘం, తంటా సంఘం మరియూ కడ్డీ సంఘాల సర్కస్ చూడ ముచ్చటగా ఉంది. ఏదేమైనా మా నవ్వుల రాజు గారిని ప్రపంచాన్ని ప్రభావితం చెయ్యగల వ్యక్తిగా ఒక వెబ్‌సైట్ ఎన్నుకోవడం ముదావహం..!

గొడవర్తి యతీంద్రశర్మ
సింగపూర్

అమెరికాకమ్మ చెప్పిన విరాళాల కథ విపరీతంగా నవ్వించింది. చిట్టెన్ రాజు గారి శైలి వీజీగా నవ్వు తెప్పిస్తుంది. మామూలు సంఘటననీ, సంభాషణనీ కూడా చిన్న విరుపుతోనో, చెమక్కుతోనో నవ్వుల గనిగా మార్చగల నేర్పు ఆయనకొక్కరికే సొంతం..!

బాసెట్టి రమణయ్య
అల్ఫారెట్టా, జార్జియా

కొత్తగా మీరు మొదలు పెట్టిన 'లేఖాయణం' శీర్షిక చూసి ఇదేదో మరొక లోకాభిరామాయణం టైపు ఉత్తరాలేమో అనుకున్నాను. కానీ మొదటి నెలలోనే రచయిత్రి గారు వ్రాసిన బరువైన సెంటిమెంటల్ లెటర్ చదివాక చాలా సేపు స్తబ్ధుగా ఉండిపోయాను. ఎంత చిన్న సెన్సిటివ్ పాయింట్‌ని ఎంత కుప్తంగా గాఢంగా చెప్పారో ననిపించింది. రచయిత్రిని అభినందించలేకుండా ఉండలేకపోతున్నాను.

చివుకుల మార్టిన్ ఫిన్లే
విశాఖపట్నం

నెలనెలా ఫీచర్స్ ని ఎలా ఎన్నుకుంటున్నారో కానీ ప్రతిదీ మా మనసుల్ని దోచుకుంటోంది. ముఖ్యంగా ఈ నెల మీరు మొదలుపెట్టిన 'లేఖాయణం' ఫాదర్స్ డే సందర్భంగా అన్నట్లేమో తండ్రి మీద గల ప్రేమ పరిణామం చెందే విధానాన్ని హృదయానికి హత్తుకునేలా చెప్పారు.

నీహారికా చంద్రశేఖర్,
న్యూఢిల్లీ

అవునండీ..మీకిలా మా హృదయాల్ని దోచేసే అధికారం ఎవరిచ్చారు. పైగా చదవగానే మనసంతా ఆర్ద్రమైపోయింది. వెంటనే నాన్నతో మాట్లాడాలనిపించింది. కానీ ఆయన పిలిచినా పలకనంత దూరంలో ఉన్నారన్న వాస్తవం తెలిసిన వెంటనే మళ్ళీ కన్నీరు.! అవును నిజంగానే నాన్న దగ్గరగా ఉన్నంతకాలం ఆయన విలువ తెలుసుకోలేకపోయాను. మారో సారి మానాన్నని గుర్తు చేసిన లేఖాయణం ఉత్తరాలకీ, ఉమ గారికీ నా కృతజ్ఞతలు.

రుద్రనాథ్‌పట్నాయక్
కాన్పూర్

కాలమ్ దాటని కబుర్లలో ఈ నాటి ఆంధ్రదేశం లోని పెళ్ళిళ్ళ గురించి చదువుకుని నవ్వుకున్నా 'అమ్మో..దేశం ఇంత మారిపోయిందా' అని ఆశ్చర్యపోయాము. మా పిల్లల పెళ్ళిళ్ళి మా వూరిలో చేద్దామని అనుకుంటున్నాం. అయ్య బాబోయ్..ఇలా ఐతే మేమెక్కడ చేస్తామండి.. శుభ్రంగా ఈ దేశంలోనే కానిచ్చేస్తాం. ఏమైనా నవ్విస్తూనే విలువైన టిప్స్ అందిస్తున్న రమణి గారికి అభినందనలు.

*డా.కె. వెంకట సుబ్బయ్య, రాధిక*

*సిడ్నీ, ఆస్ట్రేలియా*

'కౌముది' మొత్తంలో మీకు నచ్చిన ఒక్క శీర్షిక చెప్పండి అంటే ఠక్కున 'అగ్రహారం కథలు' అని చెప్పేస్తాను. వాటె నేరేషన్ అండీ..! గోదావరి తీరం, ఆ పల్లెటూళ్ళూ ఎలా ఉంటాయో ఎప్పుడూ చూడకపోయినా, ఆ వాతావరణాన్నీ, అమాయక వ్యక్తిత్వాలనీ కళ్ళ ముందు నిలబెడుతున్నారు. రచయిత్రి గారు వీటన్నింటినీ ఒక పుస్తకంగా ప్రచురిస్తే తరువాత అందరికీ చేరుతుంది.

*వేదుల కాంతామణి*

*హైదరాబాదు*

బలభద్రపాత్రుని రమణి గారి వ్రాసే వ్యాసాలన్నీ కడుపుబ్బా నవ్విస్తున్నాయి. ఆ శీర్షికని 'హాస్యకౌముది' లో చేర్చేస్తే బావుంటుందేమో..!

*ఎమ్.పద్మారమేష్,*

*న్యూజెర్సీ*

*<u>ఎడిటర్:</u> మీ సూచన గమనించాము. ఈ నెల నుంచే ఈ మార్పు చేస్తున్నాం. విషయసూచిక గమనించండి.*

కవితా 'కౌముది' లో చాలా నెలలుగా వస్తున్న రసరేఖలు రెగ్యులర్‌గా చదువుతున్నాను. ఒకప్పటి కృష్ణశాస్త్రిగారి భావగీతాలు గుర్తుకు వస్తున్నాయి. అలానే ఈ పద్యాలన్నీ ఒక క్రమంలో ఉండడం, ఒక కథ జరిగినట్లుగా నడపడంలో రచయిత విజయం సాధించారు.

*సుంకర హిరణ్మయి,*

*వాషింగ్టన్, డి.సి.*

ఈనెల ప్రచురించిన కల్పనా రెంటాల గారి కవితలో వస్తువు పాతదైనా చెప్పిన విధానం, వాడిన పదాలూ, పోలికలూ బావున్నాయి.

*పి.కె.గంగాధరం*

*గౌహతి, అస్సాం*

'కొత్తపాటలు-తేనె ఊటలు' శీర్షికలో హరిప్రియ గారి పాటల ఎంపిక తీరు బావుంది. ఈనెల ఉదహరించిన 'దేవి' చిత్రం గురించి గానీ. ఆపాట గురించి గానీ వినడం ఇదే మొదటి సారి. హరిప్రియ గారు చెప్పినట్లే పాట వింటూ చదువుతుంటే పాలపుంతలో విహరించినట్లే ఉంది.

*సత్యవాణి నోరి, షమామిష్,వాషింగ్టన్*

'ఆ పాత పాట మధురం'లో వీడియో లింకులు కూడా ఇవ్వడం బావుంది. మళ్ళీ గూగుల్‌లోకి వెళ్ళి సెర్చ్ చేసే అవసరం లేకుండా అవి కూడా మీరే ఇవ్వడంతో ఒకసారి వ్యాసం చదివి, వెంటనే వీడియో చూస్తుంటే వ్యాఖ్యాన సహితంగా సినిమా చూస్తున్నట్లే ఉంది. మాకు ఏవి ఆసక్తికరంగా ఉంటాయో ఊహించి మాకు అందించడం మీకు గల కమిట్‌మెంట్‌ని సూచిస్తుంది. అందుకే 'కౌముది' మా అభిమానపత్రిక ఐపోయింది.

*బొడ్డపాటి రామకృష్ణ*
*బెంగుళూరు*

విశ్వనాథ్ గారి ఇంటర్వ్యూ మరి కొంచెం ఉంటే బావుంటుందని అనిపించింది. మీరు కాస్త పెంచడానికి తపన గమనించాము కానీ ఆయనే మరిన్ని విశేషాలు చెబితే బావుండేదేమో. ఏదేమైనా ప్రతినెలా ఇలా ఒక సినీ ప్రముఖుడి నుంచీ తాజా కథనాలు అందించడం మీకు మాత్రమే సాధ్యమౌతోంది. అభినందించకుండా ఉండలేకపోతున్నాం.

*జి.శ్రీహరివర్మ*
*కువైట్*

మురళీకృష్ణ గారి కథా సాగరమథనం పేరుకి తగ్గట్టే సాగుతోంది. అన్ని డజన్ల కథలు చదివి కొద్ది వాటిని పరిచయం చేయడం, అందులో ఒక ఉత్తమమైన కథని ఎంచుకోవడం ఎంతకష్టమో ఊహించగలం. ఈ నెల ఉత్తమ కథ ఏ మాత్రం బాగుండలేదని చెప్పడానికి చింతిస్తున్నాము. కేవలం అమ్మాయి మీద చేతులు వెయ్యడం వల్లనే (ఇది మంచి పని అని సమర్థించడం లేదండోయ్!) కాలం ఏమీ మారలేదనీ, స్త్రీకి రక్షణ లేదనీ పెద్ద పెద్ద కంక్లూజన్స్‌కి రావడం బలంగా లేదు. ఫార్ములాగా వ్రాసినట్లుందంతే. బలమైన సంఘటనలు తీసుకుని ఉంటే బావుండేది. చాలా పేలవంగా ఉంది.

*మేకా ప్రతాప్*
*కాకినాడ*

'వసుంధర' గారి థ్రిల్లర్ కథలు వచ్చేనెల నుంచీ మిస్ అవుతామన్న మాట. వాటిల్లో మలుపులు బావుంటున్నాయి. అలానే చిన్న పాయింట్‌ని ఎంత ఇంట్రెస్టుగా చెప్పవచ్చునో చాలా బాగా తెలుస్తోంది. 'కౌముది' మొదటి సంచిక నుంచీ వసుంధర గారి ఫీచర్ ఏదో ఒకటి చదువుతూనే ఉన్నాము. వచ్చే సంచికల్లో కూడా వారి నుంచీ మరిన్ని మంచి రచనలు 'కౌముది' లో చూడగలమని ఆశిస్తూ..

*గాయత్రి చందనాల*
*ఆర్లింగ్టన్‌హైట్స్, ఇల్లినాయిస్*

జూన్ నెలలో మీరు ప్రచురించిన 'అనగనగా ఒక మంచి కథ' 'మనకొద్దీ మంచి తనం' అద్భుతంగా ఉంది. మీరు పుస్తక పరిచయంలో వ్రాసినట్లే ఈ రచయితగారి పేరు ఇంతకు ముందు ఎక్కడా వినలేదు. కథా వస్తువు, రచనాశైలి అమోఘంగా ఉన్నాయి. వెంటనే వారికి ఫోన్ చేసి అభినందించకుండా ఉండలేక పోయాను. వారి పుస్తక పరిచయాన్ని, కథనీ ఒకే నెలలో ప్రచురించడం బావుంది. చాలా కాలం తర్వాత అద్భుతమైన శిల్పం ఉన్న కథ చదివానన్న తృప్తి కలిగింది.

*దిడ్డి రాజేశ్వరమూర్తి*

*గ్రీన్‌ఫీల్డ్,ఇండియానా*

'మనకొద్దీ మంచితనం' అనుకోని మలుపుతో ముగిసింది. మళ్ళీ ఒకసారి మొదటినుంచీ చదివాము. అవును..మొహమాటం, చేతకాని తనం..మంచి తనం ముసుగులో దాచుకున్నంత కాలం 'మంచి తనం' మిగులుతుంది. చేతకాని తనం కప్పబడి ఉంటుంది.
రచయిత గారి రచనా ప్రతిభకి జోహార్లు.

*ముళ్ళపూడి జగన్నాథ శర్మ*

*ముంబాయి*

I laughed and laughed while I was reading the Editorial..what you have written is a fact..and the "cover page' is different for a change..and nice "script" ..
thank you..

***Jaya, Australia***

కల్పనా రెంటాల గారి కథలో ప్రధాన పాత్ర వయసు 55 సంవత్సరాలు అని ఒకచోట, 60 సంవత్సరాలు అని ఒక చోట వ్రాసారు. పైగా ముగింపులో 'చెలియలికట్ట' దాటినట్లు వ్రాస్తే ఏమౌతుంది అని ఆ పాత్రతో ప్రశ్నింప చేసారు. బయొలాజికల్ గా చూసినా కానీ 55-60 సంవత్సరాల స్త్రీ కేవలం శారీరక అవసరాల కోసం పెళ్ళి చేసుకోవడమనేది సబబుగా లేదు. కథ చివరలో అనవసరంగా పొడిగించారనిపించింది.

*రేబాల హేమలత*

*మినియాపోలిస్*

Again My opinion on your coverpage kavita .. may be what you expressed is the fact. But I wished it to be more positve.Also, I'm really impressed with the story Aidho goda.. It really touched.
Will let you know more once I'm done with complete reading.
Regards,

***Manasa, Fremont, CA***

సీరియల్స్ అన్నీ ప్రతి నెలా ఊరించి ఊరించి ఉడికిస్తున్నాయి. దేనికదే అన్నట్లుగా మమ్మల్ని ఆకట్టుకుంటున్నాయి. 'వెన్నెల కాటేసింది'లో సుబ్బులు, 'వస్తాను నేస్తం' లో మల్లిక, 'శివాని' లో ముగ్గురు మిత్రురాళ్ళు, 'మిసెస్ పరాంకుశం'లో సౌదామిని, 'కిటికీలో ఆకాశం'లో రాధిక ..వీళ్ళంతా ఎప్పటినుంచో పరిచయం ఉన్న వాళ్ళలా అనిపిస్తున్నారు.

*అశోక్ కుమార్ చెరుకుమిల్లి*

*సౌదీ అరేబియా*

ఈ నెల ప్రత్యేకంలో ని వ్యాసం బావుంది. 'అను ఫాంట్స్' వాడడమే కానీ వాటి వెనుకనున్న ప్రతిభ గురించి తెలుసుకోవడం ఇదే మొదటి సారి. మంచి వ్యాసం..ఎప్పటిలానే మీ కృషి అనన్యం..కీపిట్ అప్..!

*పాలంకి ప్రతిభ*
*విజయవాడ*

జూన్ నెల 'కౌముది'లో తెలుగు 'అను' ఫాంట్స్ గురించి ఇచ్చిన వ్యాసం బావుంది. అయితే వారి పేరు బ్రహ్మ అని వ్రాసారు కానీ పూర్తి పేరు ఎక్కడా వ్రాయలేదు. అనుకుంటున్నాను. నేను పూర్తిగా వ్యాసం చదివాను. ఎక్కడా కూడా తెలుగు అను ఫాంట్స్ తయారు చేసింది బ్రహ్మం గారా లేక ఈశ్వర్ గారా అన్నది తెలుసుకోలేక పోయాను *(ఎడిటర్; దయచేసి వ్యాసాన్ని మళ్ళీ ఒక సారి చదవండి. అనుబంధంగా ఇచ్చిన ఫోటోలు కూడా పరిశీలించండి. మీ ప్రశ్నలకి సమాధానాలు దొరుకుతాయి)*

అవన్నీ పక్కన పెడితే 'కౌముది' పత్రిక నడిపించడం అనేది సాహసంతో కూడిన పని. అశ్లీల పదాలకి, ఫోటోలకి తావు లేకుండా లబ్ధ ప్రతిష్టులైన వారితో వ్రాయిస్తున్నారు. అలానే యువకవులని ప్రోత్సహించడం చాలా గొప్ప విషయం

*నాయుడు రమణ, బొబ్బిలి, విజయనగరం జిల్లా*

♣ ♣ ♣